www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 21 ఏప్రిల్ 2023
4
తిరుపతి

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

అలిపిరి పాదాల మండపం వద్ద

**ప్రజాశక్తి- తిరుపతి టౌన్** నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో తిరుపతి లో సంబరాలు చేసుకున్నారు. అలిపిరి పాదాల మండపం వద్ద 774 కొబ్బరికాయలు కొట్టారు. బాలాజీ కాలనీ ఎన్టీఆర్ కూడలి వద్ద భారీ కేక్ కట్‌చేశారు. తిరుపతి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎస్వీ యూనివర్సిటీ మెయిన్ గేట్ నందు విద్యార్థులు, రిటైర్డ్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. తిరుపతి పార్లమెంట్ కార్యాలయం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి నియోజకవర్గ పరిశీలకులు సురేంద్ర కుమార్ , తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్, మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్‌వర్మ పాల్గొన్నారు. (మిగిలిన వార్తలు 6వ పేజీలో..)

# జగనన్నా..మా భవిష్యత్ ఏంటి..?

**ప్రజాశక్తి- తిరుపతి**

ఎన్నికల ఏడాది దగ్గర పడుతున్న కొద్దీ అధికార పార్టీ వివిధ కార్యక్రమాల ద్వారా నిత్యం ప్రజల మధ్య ఉండేలా ప్రణాళిక చేసుకుంటోంది. తాజాగా 'మా నమ్మకం నువ్వే జగన్ పేరుతో ఇంటింటా తలుపు తడుతున్నారు. దీనికోసం వాలంటీర్లతో పాటు ఇద్దరు గృహసారథులు, ముగ్గురు సచివాలయ కన్వీనర్లను రంగంలోకి దించారు. చంద్రగిరి నియోజకవర్గంలో అయితే అదనంగా ఎమ్మెల్యే తరపు సిబ్బంది కనీసం నలుగురు ఉంటున్నారు. వీరిలో వాలంటీర్లకైతే ప్రభుత్వం జీతాలిస్తోంది. కన్వీనర్లుగా ఎక్కువ మంది సర్పంచి, ఎంపిటీసీ, వార్డు సభ్యుల్లాంటి పదవులున్న వారే ఉన్నారు.. ఇక గహసారథులకే ఎలాంటి గౌరవ వేతనం కానీ, పదవులుగానీ లేవంటూ అసంతప్తిని వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టీ మీటింగుల్లో నాయకులేమో ' లేదు.. లేదు.. మీకు పార్టీలో గుర్తింపు ఉంటుంది.. భవిష్యత్తులో మీ గ్రామస్థాయిలో ఏదైనా పోస్టు నింపాలన్నా, పనులు చేయాలన్నా మీకే ప్రాధాన్యం ఇస్తామని బుజ్జగిస్తున్నారు. అయినప్పటికీ ' మాకు పది పైసల ఆదాయమూ లేదు...పది నిమిషాల తీరికా లేదు. ఇప్పుడు ఇలానే అంటారు.. అవసరం వచ్చినప్పుడు మాట మార్చరని' నమ్మకం ఏంటని మంగళం ప్రాంతంలో నిర్వహిస్తున్న మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో బాహాటంగా గృహసారథులు అధికార నేతలపై విసుక్కొంటుండటం గమనార్హం.

ప్రభుత్వం చేసిన అభివద్ధి పనులను ఇంటింటికీ చెప్పడానికే "మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం చేపడుతున్నామని పార్టీ. పెద్దలు చెబుతున్నారు. ఓవైపు గడప గడపకు మన ప్రభుత్వం పేరుతో ఇదే చేస్తున్నా మరలా ఇంటింటికీ స్టికర్లేంటి బాబోయ్ అని ఆ పార్టీ కార్యకర్తలే గుసగుసలాడుకుంటున్నారు. ప్రభుత్వం నుంచి జీతాలు తీసుకుంటున్న వాలంటీర్లను నిన్నమొన్నటివరకు పార్టీ కార్యక్రమాలకు పరోక్షంగా ఉపయోగించుకునేవారు. ఈసారి ఏకంగా వైకాపా ప్రతినిధులను పరిచయం చేసే బాధ్యతను వారికే అప్పగించారు. 50 ఇళ్లకు ఇద్దరు చొప్పున గృహ సారథులను పార్టీ నియమించింది. వీరిని ఈ కొత్త ప్రచార కార్యక్రమంలో ఇంటింటికీ తీసు కువెళ్లాలి. వారితో పాటు సర్వే పూర్తయ్యే వరకు తిరగాలి. ఇలా ఇప్పటికే వారం పూర్తయినప్పటికీ మరో 20 రోజుల పాటు ఇంటింటికీ తిరుగుతూ స్టిక్కర్లను అంటించాల్సి ఉంది. ప్రభుత్వ పథకాల గురించి చెప్పి గత ప్రభుత్వానికి, ఈ సర్కారుకు తేడాను

## 'గృహ సారథుల' అంతర్మథనం

వివరించాలి. దీనికోసం ఒక్కో ఇంటి దగ్గర 20 నిమిషాలకు పైగా గడపాల్సి ఉంటుంది. ఒకట్రెండు రోజులు తిరిగి తర్వాత మమ అనిపించేద్దామన్న ధోరణిలో ఉన్నారు. మొదటి రోజు నాలుగైదు ఇళ్లు తిరిగి ఫొటోలు తీసుకుని అందరూ జగన్ కు మద్దతుగా ఉన్నారని. చెప్పేస్తే సరిపోతుందనే భావనతో గహసారథులు కార్యక్రమాన్ని ప్రారంభించనప్పటికీ నాయకుల ఒత్తిళ్లతో మండుటెండలోనూ ఇంటింటికీ తిరగకతప్పడం లేదని వాపోతున్నారు.

జగనన్నా ..నువ్వే మా భవిష్యత్ (ఫైల్‌ఫొటో)

### వాలంటీర్ల తరహాలో గృహసారథులకీ వేతనం ఇవ్వాలి

### కె.వేణు, సిఐటియు తిరుపతి నగర కార్యదర్శి

వాలంటీర్ల తరహాలోనే గృసారథులకీ వేతనం ఇవ్వాలి. ప్రజాసేవ పేరుతో సేవలందిస్తున్న సర్పంచులు, ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిలకూ గౌరవవేతనం ఇస్తున్నారు. అయితే అదే సేవ పేరు చెప్పి గృహసారథులకు ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా ఉచితంగా చేయించుకుంటుండటం సబబు కాదు. గృహసారథులకూ ప్రభుత్వం కనీస వేతనాలివ్వాలని సిఐటియు డిమాండ్ చేస్తోంది.

శ్రీకాళహస్తిలో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తున్న సిపిఎం జిల్లా నాయకులు అంగేరి పుల్లయ్య, వేదికపై సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు వి.శ్రీనివాసరావు, రామకృష్ణ

# 'మన్నవరం'పై జగన్ వైఖరేంటి..?

గుజరాత్‌కు తరలిపోతున్నా ఎందుకీ మౌనం

'ప్రచారభేరి' సభలో సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు

**ప్రజాశక్తి - శ్రీకాళహస్తి**

'మన్నవరం గుజరాత్‌కు తరలిపోతున్నా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారో స్పష్టం చేయాలి' అని సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు వి.శ్రీనివాసరావు, కె.రామకృష్ణ ప్రశ్నించారు. కేంద్రంలో ప్రజా వ్యతిరేక విధానాలకు మద్దతిస్తున్న రాష్ట్ర అధికార పార్టీ వైసీపీని, బిజెపిని వేర్వేరుగా చూడొద్దని ఉద్ఘాటించారు. 'నిరంకుశ, మతోన్మాద బిజెపిని సాగనంపుదాం– దేశాన్ని కాపాడుకుందాం' అనే నినాదంతో ఉభయ కమ్యూనిస్టు పార్టీలు చేపట్టిన ప్రచారభేరి బహిరంగ సభ గురువారం సాయంత్రం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణం అంబేద్కర్ సర్కిల్ వద్ద జరిగింది. ఈ బహిరంగ సభకు సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు శ్రీనివాసరావు, రామకష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి తదనంతరం బహిరంగ సభనుద్దేశించి సంయుక్తంగా మాట్లాడారు. కార్పొరేట్లపై అదనపు పన్నులు వేయకుండా సామాన్య ప్రజలపై పన్నుల భారాలు మోపుతున్నారని విమర్శించారు. దేశంలో నిరుద్యోగం పెరిగిందనీ, వ్యవసాయం సంక్షోభంలోకి కూరుకుపోయిందనీ, ప్రజలు తీవ్ర కష్టాల్లో ఉన్నారని తెలిపారు. సామాన్యులకు ఈ దేశం నరకంలా ఉంటే, అంబానీ, ఆదానీలకు మాత్రం స్వర్గంలా ఉందంటూ ఎద్దేవా చేశారు. తిరుపతి వెంకన్న సాక్షిగా ఏపీకి ప్రత్యేక హెూదా, వెనకబడ్డ జిల్లాలకు స్పెషల్ ప్యాకేజీ హామీని మోదీ ప్రభుత్వం తుంగలో తొక్కిందని మండిపడ్డారు. రాష్ట్రంలో వెనుక పడ్డ జిల్లాలైన చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల అభివృద్ధికి కేటాయిస్తామన్న నిధులు ఏమైపోయాయని ప్రశ్నించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలూ అటకెక్కాయని అన్నారు. యువత ఉద్యోగాలు, ఉపాధి లేక హమాలీలుగా, వలస కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నారు. కేంద్రం నిరంకుశ విధానాలు, రాష్ట్రాల హక్కులు హరించేలా ఉన్న నేపథ్యంలో తెలంగాణ, తమిళనాడు కేరళ లాంటి ప్రభుత్వాలు మోడీకి వ్యతిరేకంగా పోరాడుతున్నాయనీ, మరి అధికార వైసిపి ఎందుకు తోక ముడుస్తోందని ప్రశ్నించారు. మన రాష్ట్రానికి తలమానికమైన విశాఖ ఉక్కును ప్రైవేట్ పరం చేస్తున్నారనీ, కడప స్టీల్ ఫ్యాక్టరీని అడ్డుకుంటున్నారనీ, రేణిగుంట ఎయిర్పోర్ట్ ను అమ్మకానికి పెట్టారని, మన్నవరం బెల్ ఫ్యాక్టరీని గుజరాత్ తరలిస్తున్నారని తెలిసినా జగన్ ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తుందో ప్రజలు తెలుసుకోవాలన్నారు. కేంద్రంలో మోడీని, రాష్ట్రంలో జగన్ ప్రభుత్వాన్ని దీటుగా ప్రశ్నిస్తున్న, ఎదుర్కొంటున్న పార్టీలు కేవలం వామపక్షాలేననీ, ప్రత్యామ్నాయ రాజకీయాల కోసం ప్రజలు సిపిఎం, సిపిఐ వెంట నిలవాలని పిలుపునిచ్చారు. సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు వి.నాగరాజు, పి.మురళి, నాయకులు రామానాయుడు, అంగేరి పుల్లయ్య, జయలక్ష్మి, జనార్ధన్, పెంచలయ్య, రాధాకష్ణ, నళిని, అజయ్, జనమాల గురవయ్య, గంధం మణి తదితరులు పాల్గొన్నారు.

## రేణిగుంటలో ప్రభుత్వ భూమిని కాపాడండి

### కలెక్టర్‌కు సిపిఎం వినతి

**ప్రజాశక్తి - తిరుపతి టౌన్**

రేణిగుంట మండల రెవెన్యూ కార్యాలయాన్ని ఆనుకుని ఉన్న 26 ఎకరాల భూమిని అధికార పార్టీ నేతలు, అధికారులు కలిసి ఉమ్మడిగా పంచుకుంటున్నారని, 26 ఎకరాల్లో ప్లాట్లు వేసి అమ్ముకుంటున్నారని, కోట్లాది రూపాయల విలువచేసే ఈ ప్రభుత్వ భూమిని కాపాడాలని సిపిఎం నేతలు కందారపు మురళి, ఓ. వెంకటరమణ, హరినాథ్‌లు కలెక్టర్ వెంకటరమణారెడ్డికి విజ్ఞప్తి చేశారు. గురువారం ఉదయం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నేతలు మాట్లాడుతూ రేణిగుంట మండల కేంద్రంలో అత్యంత విలువైన భూమిని అక్రమంగా అధికార పార్టీ నేతలు ఒక్కో ప్లాటు 6 నుంచి 8 లక్షల రూపాయలకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఇందులో రెవెన్యూ సిబ్బంది, పోలీసులు ఉండటం ఆందోళన కలిగిస్తుందని తెలిపారు. రేణిగుంట మండల కేంద్రంలో పేదలకు ఇళ్లస్థలాలకై తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు గతంలో చేపట్టామని,

అర్హులైన పేదలకు శ్రీకాళహస్తి సమీపంలో స్థలాలు కేటాయించారని ఇప్పటికీ అనేక మందికి స్థలాలు లేక ఇబ్బంది పడుతున్నారని గుర్తు చేశారు. పేదలను ఊరికి దూరంగా పంపి అధికార పార్టీ నాయకులు, కొందరు అధికారులు కలిసి ప్రభుత్వ భూములను కబ్జా చేయటం అన్యాయమని తక్షణం ఈ దందాను ఆపాలని కోరారు. ఆర్డీవోను స్వయంగా పంపి విచారణ జరుపుతామని, ప్రభుత్వ భూమిని కాపాడతామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

## గంగమ్మ జాతరకు కార్పొరేషన్ నుంచి రూ.20 లక్షల చెక్కు

**తిరుపతి టౌన్** : 'రాష్ట్రపండుగ తిరుపతి గంగమ్మ జాతరను దేశవ్యాప్తం చేద్దాం' అని ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. జాతర ఉత్సవాలకు చేయాల్సిన ఏర్పాట్లపై కార్పొరేషన్ కార్యాలయంలో ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్లు ముద్రనారాయణ, భూమన అభినయ్‌రెడ్డిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంలో రెండున్నర లక్షల కరపత్రాలు, రెండు లక్షల కుంకుమ ప్యాకెట్లు ప్రతి ఇంటికీ పంపిణీ చేసి గంగమ్మ జాతరకు ఆహ్వానించడం జరుగుతుందన్నారు. గంగమ్మ జాతర నిర్వహణ కోసం నగర పాలక సంస్థ ప్రకటించిన రూ. 25 లక్షల రూపాయల చెక్కును ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి చేతుల మీదుగా ఆలయ ఈవో మునికృష్ణకు అందజేశారు.

### గృహనిర్మాణాల్లో పురోగతి ఉండాలి : కలెక్టర్

**తిరుపతి టౌన్ :** రీసర్వే వేగవంతం చేయాలని, జాతీయ రహదారుల భూసేకరణ, గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. తిరుపతి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి జేసీ డీకె బాలాజీతో కలిసి హాజరయ్యారు. మొదటిఫేజ్ కింద రీసర్వే ప్రక్రియ పూర్తయిన వాటికి రాళ్లు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. పేదలందరికీ ఇల్లు కార్యక్రమాన్ని నిర్దేశించిన లక్ష్యాల మేరకు సకాలంలో పూర్తి చేసేలా వివిధ స్టేజీల్లో ఉన్నవాటిని పూర్తిచేసే దిశగా వేగవంతం చేయాలన్నారు. స్టేజివారీగా పురోగతి ఉండాలని ఆదేశించారు. హౌసింగ్ పీడీ వెంకటేశ్వర్లు, డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్, పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ ప్రాంతీయ సంచాలకులు రమణ ప్రసాద్ పాల్గొన్నారు.

## ఆర్‌టిసిలో వ్యాపారాలపై అవగాహన సదస్సు

**ప్రజాశక్తి-తిరుపతి సిటి**

ఆర్‌టిసి బస్టాండుల్లో వ్యాపారాలు చేసుకునే విషయంపై వ్యాపారులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. డిప్యూటీ సిటిఎం భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తిరుపతి జిల్లా పరిధిలోని పుత్తూరు, శ్రీకాళహస్తి, నాయుడుపేట, గూడూరు, కోటలోని బస్ స్టేషన్లలో పబ్లిక్, ప్రయివేట్ పార్టనర్షిప్ (పిపిపి) పద్దతిలో బస్‌స్టేషన్ల అభివృద్ధి, ఆధునీకరణ, పునర్నిర్మాణం చేసి వ్యాపారాలు చేసుకునేందుకు జిల్లా పరిధిలో ఖాళీ స్థలాలను బిజిటి స్కీమ్‌లో 33 సంవత్సరాల కాల వ్యవధి, ఓఎస్–15 స్కీమ్‌లో 15 సంవత్సరాల కాల వ్యవధికి వ్యాపారాలు చేసుకునేందుకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవరావు, రాజవర్ధాన్, వెంకటేశ్వర్లు, ప్రశాంతి, మల్లికార్జున వివిధ డిపోల మేనేజర్లు పాల్గొన్నారు.

### మానసిక వికలాంగులకు కాపుక్లబ్ చేయూత

**ప్రజాశక్తి- తిరుపతి టౌన్**

తిరుపతి పద్మావతీపురం నందలి పాస్ మనోవికాస్ బుద్ధిమాంద్య పిల్లల సంరక్షణ కేంద్రానికి కాపుక్లబ్ అధ్యక్షులు ఆర్కాట్ కష్ణప్రసాద్ ఆధ్వర్యంలో సుమారు 10 రోజుల సరిపడ బిస్కెట్లను వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ సురేష్, పాస్ సిబ్బంది మురళి పాల్గొన్నారు.

## అవయవదానం ప్రాణదానంతో సమానం : ఈవో

**ప్రజాశక్తి - తిరుపతి సిటి**

అవయవదానం ప్రాణదానంతో సమానమని, అవయవదానంపై టిటిడి ఉద్యోగుల్లోనూ, ప్రజల్లోనూ అవగాహన కల్పించి ప్రోత్సహించడానికి తగిన చర్యలు తీసుకోవాలని టిటిడి ఈవో ఎవి ధర్మారెడ్డి ఆదేశించారు. తిరుపతిలోని ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. టిటిడి పరిపాలనా భవనంలోని తన ఛాంబర్‌లో ఈవో ఎవి ధర్మారెడ్డి, జెఈవో సదాభార్గవితో కలిసి టిటిడి ఆస్పత్రులపై సమీక్ష జరిపారు. ఈవో మాట్లాడుతూ శ్రీ పద్మావతి చిన్నపిల్లల గుండె చికిత్సల ఆస్పత్రిలో ఇటీవలే రెండు గుండె మార్పిడి ఆపరేషన్లను విజయవంతంగా నిర్వహించామని గుర్తు చేశారు. మరో ముగ్గురు చిన్నారులు గుండె మార్పిడి శస్త్ర చికిత్స కోసం ఎదురుచూస్తున్నారన్నారు. ఎవరైనా బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తుల నుంచి గుండె సేకరించగలిగే అవకాశం ఉంటే భవిష్యత్‌లో ఎక్కువమంది

### టిటిడిలోనూ 'ఫ్యామిలీ డాక్టర్ పథకం' అమలుకు చర్యలు

చిన్నారులకు గుండె మార్పిడి శస్త్ర చికిత్సలు చేయవచ్చని తెలిపారు. టీటీడీ ఆధ్వర్యంలోని స్విమ్స్, బర్డ్, అశ్విని, సెంట్రల్ ఆసుపత్రుల్లోని డాక్టర్లందరికీ ఒకరికి 40మంది చొప్పున టీటీడీ రెగ్యులర్ ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులను కేటాయించి ఫ్యామిలీ డాక్టర్ పథకం అమలు చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించిన డేటా మొత్తం సిద్ధం చేసి ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులతో డాక్టర్లను అనుసంధానం చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. టీటీడీఎఫ్ఎసిఎవో బాలాజి, శ్రీ పద్మావతి చిన్న పిల్లల గుండె చికిత్సల ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ రెడ్డి, బర్డ్ ప్రత్యేకాధికారి డాక్టర్ రెడ్డెప్ప రెడ్డి, ఇంచార్జ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నర్మద, ఆయుర్వేద ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సుబ్బారెడ్డి సమీక్షలో పాల్గొన్నారు.

## రుయా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

**తిరుపతి టౌన్ :** రుయా ఆసుపత్రిలో విపరీతమైన పని భారం పెరిగిందని, సమస్యలు పరిష్కరించకుండా సమస్యకు కారకులుగా అధికారులు తయారవుతున్నారని, తక్షణం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్‌కు రుయా ఉద్యోగులు వినతిపత్రం సమర్పించారు. గురువారంఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నేతలు రుయాలో నెలకొని ఉన్న పరిస్థితులను కలెక్టర్ కు వివరించారు. 1182 పడకలు ఉన్న రుయా హాస్పిటల్‌లో 500 మంది నాలుగవ తరగతి సిబ్బంది అవసరం ఉండగా 96 మందితో పనులు చేయిస్తున్నారని, ఇందులో ఎనిమిది మంది అంధులని వివరించారు. తీవ్రమైన పని భారం పెరిగిన నేపథ్యంలో అధికారులు సహకరించడం మాని వేధింపులకు పూనుకుంటున్నారని వివరించారు. సెలవులు ఇవ్వడం లేదని, పని గంటలు పాటించడం లేదని, కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు సక్రమంగా ఇవ్వడం లేదని పేర్కొన్నారు. రుయా సూపరింటెండెంట్ నాగమునీంద్రుడు కనీసం తమ సమస్యలు వినడం మానేసి, ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని, ఉద్యోగుల పట్ల అవమానకరంగా ప్రవర్తిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రుయా ఆసుపత్రి నేతలు గురవయ్య, సుబ్రహ్మణ్యం, మునిచంద్ర, లక్ష్మీనారాయణ, నరసింహులుతో పాటు జేఏసీ నాయకులు చెంగ్రాయులు పాల్గొన్నారు.

## వైద్యానికి మతం రంగు పులమొద్దు: సిపిఎం

**ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో**

స్విమ్స్ ఆసుపత్రిలో 142 పోస్టుల నియామకానికి సంబంధించిన వ్యవహారంలో వైద్యానికి మతం రంగు పులుముతూ మోకాలు అడ్డుతున్న బిజెపి వైఖరిని ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 14 మంది ప్రొఫెసర్లు, 41 మంది అసోసియేట్ ప్రొఫెసర్లు, 87 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి సంబంధించి టిటిడి ఈనెల 17న నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనలకు లోబడి రిజర్వేషన్ ప్రాతిపదికన ఖాళీలను భర్తీ చేయాలని నోటిఫికేషన్లో పేర్కొందని వివరించారు. ఈ నోటిఫికేషన్ ఇవ్వడాన్ని బిజెపి వ్యతిరేకిస్తూ అడ్డగోలు ప్రకటనలు చేస్తోందని, వైద్యానికి మతం రంగు పులమొద్దని హితవు పలికారు. తిరుపతి అభివృద్ధికి తోడ్పాటును ఇచ్చే విషయంలో బిజెపి మొదటినుంచి వ్యతిరేకంగానే ఉందని గుర్తు చేశారు.

### బిజెపి వైఖరి దారుణం : చింతామోహన్

**ప్రజాశక్తి-తిరుపతి సిటి**

స్విమ్స్ ఆసుపత్రిలో త్వరలో నియమించనున్న డాక్టర్ల భర్తీలో ముస్లిం రిజర్వేషన్ పాటించడాన్ని బిజెపి అడ్డుకోవడం దారుణమని కేంద్ర మాజీ మంత్రి డాక్టరు చింతామోహన్ విమర్శించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బిజెపి దేశ వ్యాప్తంగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందన్నారు. ముస్లింలకు వ్యతిరేకంగా స్విమ్స్ ఆస్పత్రి ముందు బిజెపి ధర్నాకు దిగడం హాస్యాస్పదమన్నారు. ఇది లౌకిక రాజ్యమని తెలిపారు. వేలూరు సిఎంసిలో ఉద్యోగస్తులు 50శాతం హిందువులు, చికిత్స పొందుతున్న రోగులు కూడా 80శాతంపైగా హిందువులేనని, కడప ఫాతిమా మెడికల్ కాలేజి, ఆసుపత్రులో పని చేస్తున్న వారిలో 90శాతం హిందువులేనని, స్విమ్స్‌లో మాత్రం మైనార్టీలు వద్దనడం దుర్మార్గమన్నారు. టిటిడిలో ఎస్‌సి, ఎస్‌టి, ఓబిసిలకు బ్యాక్‌లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండు చేశారు.

# తో(టో)ల్ ... తీస్తా..!

1 నుంచి 10శాతం పెరిగిన ఛార్జీలు

వాహనదారులకు 'భారం' తప్పనిసరి

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి**

'కాదేదీ కవితకు అనర్హం' అంటూ 'శ్రీశ్రీ' మహాకవి సామాన్యులకు అండగా నిలిచారు.. 'కాదేదీ వడ్డనకు అనర్హం' అని ప్రధాని మోడీ 'కార్పొరేట్'కు ఎర్రతివాచీ పరిచారు.. గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకులు పెంచి సామాన్యుడి నడ్డి విరుస్తున్న మోడీ సర్కార్ తాజాగా జాతీయ రహదారులపై టోల్ ఛార్జీలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. దీంతో వాహనదారులకు భారం తప్పనిసరయ్యింది. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 5–10శాతం మేర టోల్ ఛార్జీలు పెరిగాయి. ప్రతి ఏటా ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో టోల్ రుసుముపై కేంద్రం సమీక్ష చేస్తుంది. దీన్ని భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్హెచ్ఎఐ) అధికారులు ధ్రువీకరించి ఏ మేరకు టోల్ ఛార్జీలు పెంచాలో నిర్ణయిస్తారు. అయితే ఈ సారి ఏకంగా 10 శాతం మేర టోల్ చార్జీలు పెరగడంతో సామాన్యుడిపై పెను భారం పడే అవకాశం ఉంది. రాష్ట్రంలో ఉన్న 58 టోల్ ప్లాజాల్లో ఏప్రిల్ 1 నుంచి పెరిగిన ఫీజులు అమల్లోకి రావడంతో వాహనదారులు లబోదిబోమంటున్నారు.

తిరుపతి జిల్లా చింతలపాళ్లెం, నాయుడు పేట వద్ద టోల్ ప్లాజాలు ఉండగా, వీటి నుంచి నిత్యం 10 వేలకు పైగా వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఆర్టీసీ, ప్రైవేట్ బస్సులు కూడా వివిధ ప్రాంతాలకు ప్రయాణికులను చేరవేస్తాయి. ప్రస్తుతం టోల్‌ప్లాజాల్లో కార్లు, జీపులు లైట్ మోటార్ వెహికిల్స్‌పై 24 గంటల్లో రాకపోకలకు రూ.150, మినీ బస్సు, లైట్ కమర్షియల్ వెహికిల్‌కు రూ.240, బస్సులు, ట్రక్కులకు రూ. 500కు పెరిగింది. ఇతర భారీ వాహనాలకు రూ.545, రూ.865, రూ.955 వరకు ఉంది. కేంద్రం పెంచిన ధరల కారణంగా 5 శాతం మేర చార్జీలు పెరిగాయి. దీంతో రోజూ ప్రయాణికులపై రూ.10 లక్షల అదనపు భారం పడుతోంది. ప్రయివేటు వాహనదారులతో పాటు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే పేదలు సైతం నష్టపోవాల్సి వస్తుంది.

### ఏటా బాదుడే: వేణు, వాహనదారుడు

టోల్‌ప్లాజాల ధరలు పోయిన ఏడాది పెంచారు. ఇలా ప్రతి ఏడాదీ ధరలు పెంచుకుంటూ పోతే సామాన్యుడు ఎలా బతికేది. ఇప్పటికే డీజిల్ ధరలు బాగా పెరిగాయి. డీజిల్, టోల్ ప్లాజా చార్జీలు పెంచుకుంటూ పోతే మేం ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుంది. నేషనల్ హైవే అధికారులు రోడ్ల గురించి మాత్రం పట్టించుకోరు గానీ చార్జీలు మాత్రం పెంచుకుంటూ పోతారు. తిరుపతి – నాయుడు పేట జాతీయ రహదారిలో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ఉంటాయి. ఎంతో మంది అమాయకులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.

# మాది 'ఆకలి' పోరాటం..!

అర్ధాకలి తట్టుకోలేక సమ్మె చేస్తున్నాం

బెదిరింపులు మాని సమస్యలు పరిష్కరించాలి

కొనసాగుతున్న పారిశుధ్య కార్మికుల ఆందోళన

**ప్రజాశక్తి - గూడూరు టౌన్**

'మేం గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదు.. ఆకలి తట్టుకోలేక సమ్మె చేస్తున్నాం... అర్ధాకలితో ఎన్నాళ్లని జీవనం గడపాలి.. ఇచ్చే అరకొర వేతనాలు నెలల తరబడి ఇవ్వకుండా, విధి నిర్వహణకు ఇవ్వాల్సిన గ్లౌజులు, చెప్పులు, నూనె, మాస్కులు ఇవ్వకుండా మమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నాం.. మేం చేసేదే మలినమైన పని.. నిత్యం అనారోగ్యానికి గురవుతూ ఉంటాం.. అయినా మున్సిపల్ అధికారులకు మాపై దయలేదు.. సమ్మె చేస్తున్నామని బెదిరిస్తున్నారు.. మేమేమీ ఏసీల్లో కూర్చుని జల్సా చేసుకోడానికి సమ్మె చేయడం లేదు.. మండుటెండల్లో మలినమైన పనులు చేస్తున్న మాకు కనీస వేతనం నెలనెలా ఇవ్వాలని మాత్రమే మేం కోరుతున్నాం.. కనీస కార్మిక హక్కులను సైతం మున్సిపల్ అధికారులు కాలరాస్తూ మమ్మల్ని బెదిరింపు ధోరణికి పాల్పడటం సబబు కాదని పారిశుధ్య కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.

గూడూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట పారిశుధ్య కార్మికులు చేస్తున్న సమ్మె రెండోరోజూ కొనసాగింది. అయితే మున్సిపల్ అధికారులు నాలుగు నెలలుగా తమ సమస్యలు పరిష్కరించకుండా, సమ్మె నోటీసు ఇచ్చినా పట్టించుకోకుండా, తీరా సమ్మె చేస్తున్నపుడు ఉద్యోగాల నుంచి తీసేస్తామని బెదిరింపులకు పాల్పడటం హేయమైన చర్యని వాపోయారు. జనవరి 30, 31 తేదీల్లో రిలేదీక్షలు చేసినపుడు ఎంఎల్ఎ వరప్రసాద్‌రావు, కమిషనర్ కార్మిక సంఘాల నాయకులతో చర్చలు జరిపి పది రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చి పట్టించుకోలేదని మండిపడ్డారు. నాలుగు నెలలు గడిచి, కార్మికులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుని చనిపోతున్నా వారికి పట్టలేదన్నారు. మున్సిపల్ అధికారుల నిరంకుశ తీరును నిరసిస్తూ తాము చేస్తున్న సమ్మెకు పట్టణ ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కమిషనర్ వేధించడానికి పెట్టిన దృష్టి, సమస్యల పరిష్కారానికి పెట్టి ఉంటే తాము సమ్మె చేయాల్సిన అవసరమే ఉండేది కాదన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకూ సమ్మె విరమించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఎఐటియుసి నాయకులు జోగి శివకుమార్, బి.గోపీనాథ్, బివి రమణయ్య, బి.రమేష్, అడపాల ప్రసాద్, ఎస్.సురేష్, జి.శశికుమార్, ఎస్‌కె కాలేషా, ఎంబేటి చంద్రయ్య, ఎ.ప్రసాద్, నిర్మలమ్మ, ఎం.రాఘవులు, మురళి, మహేంద్ర, పెంచల ప్రసాద్, మహేష్, రమేష్, సీనయ్య, సంపూర్ణమ్మ, పెంచలమ్మ, సుబ్బమ్మ, పద్మమ్మ, నారాయణమ్మ పాల్గొన్నారు.

## సత్యవేడు టీడీపీలో రాజకీయ ముసలం

**ప్రజాశక్తి -సత్యవేడు:** సత్యవేడులో టీడీపీ పరిస్థితి రెండు వర్గాల మధ్య నువ్వా.. నేనా అన్నట్టు కొనసాగుతోంది. దీంతో సత్యవేడు టీడీపీలో గత కొంతకాలంగా కొనసాగుతున్న గ్రూపు రాజకీయాల గ్రహణం ఇప్పట్లో వీడే పరిస్థితి కనిపించడం లేదు. ఇందుకు టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలే నిదర్శనంగా నిలుస్తున్నాయి. రెండు వర్గాలుగా విడిపోయి చంద్రబాబు జన్మదిన వేడుకలను జరుపుకోవడంతో ఇక్కడ గ్రూపు రాజకీయాలు ఏ స్థాయిలో ఉందో వేరే చెప్పనవసరం లేదు. సత్యవేడు టీడీపీ నియోజకవర్గ నాయకులు జేడీ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎంపీటీసీ బాలసుందరంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాధాకృష్ణ, సుబ్రహ్మణ్యంరాజు, హేమభూషణం, శివయ్యశెట్టి, బాబుయాదవ్, కాశీ ప్రతాప్‌రెడ్డి, కోనయ్య తదితరులు గాంధీ విగ్రహం వద్ద గురువారం ఉదయం 9 గంటలకు కేక్ కోసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఇదే తరహాలోనే టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి హెలెన్, మండలాధ్యక్షులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ మస్తాన్, పరమశివం, కుబేంద్రన్, శశి, ప్రభాకర్‌రెడ్డి, సంపత్, శోభ తదితరులు ఉదయం 10 గంటల సమయంలో గాంధీ విగ్రహం వద్ద టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అయితే రెండు వర్గాలుగా చంద్రబాబు జన్మదిన వేడుకలను నిర్వహించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత మూడేళ్లుగా జేడీ రాజశేఖర్ నియోజవర్గంలో పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ వచ్చారు. అయితే ఇంతలో పార్టీ హై కమాండ్ సత్యవేడు టిడిపి ఇన్చార్జి బాధ్యతలను టిడిపి మాజీ ఎమ్మెల్యే హేమలతకు గత ఏడాది డిసెంబర్‌లో అప్పగించింది. అయితే హేమలత బాధ్యతలు తీసుకున్న నెల తిరగకుండానే మళ్లీ ఇన్‌ఛార్జి బాధ్యతలను హేమలత కుమార్తె హెలెన్‌కు అప్పగిస్తూ పార్టీ హైకమాండ్ ప్రకటన విడుదల చేయడంతో కొంత గందరగోళ వాతావరణం నెలకొంది. గ్రూప్ రాజకీయ పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్తు ఎన్నికల్లో సత్యవేడులో టిడిపికి కంచుకోట అన్న సెంటిమెంట్‌కు బీటలు వారే ప్రమాదం లేకపోలేదని ఆ పార్టీకి చెందిన కార్యకర్తలు వ్యాఖ్యానిస్తున్నారు.

# చంద్రబాబు అడుగు జాడల్లో నడుద్దాం..!

పుత్తూరులో ...

శ్రీకాళహస్తిలో...

## ఘనంగా టీడీపీ రథసారథి జన్మదిన వేడుకలు

చంద్రబాబు చదివిన ఎస్వీస్కూలులోని తరగతి గదిలో..

పెళ్లకూరు మండలంలో...

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:** మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అడుగు జాడల్లో అందరూ నడుద్దామని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని ఎన్టీఆర్ భవన్‌లో బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

**పెళ్లకూరు:** కొత్తూరులో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణయ్య ఆధ్వర్యంలో, సూళ్లూరుపేట పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు నిర్వహించారు.

**పాకాల:** టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి సుధారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో, లైన్స్ క్లబ్ పాకాల వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అన్నదానం చేశారు.

**దొరవారిసత్రం:** మండల కేంద్రంలో గురువారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను టీడీపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం, పార్టీ మండలాధ్యక్షులు శ్రీనివాసులునాయుడు, ఎస్సీసెల్ అధ్యక్షులు జకరయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. నాయకులు షబీర్, సుబ్రహ్మణ్యం, ఉదయ్ కుమార్, కష్ణమూర్తి, మణి, రవీంద్రనాయుడు, శోభన్‌బాబునాయుడు, బాబునాయుడు, గోపాల్‌రెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి, హరి తదితరులు పాల్గొన్నారు.

**నాగలాపురం:** నాగలాపురంలో నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను గురువారం టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. శ్రీనివాసయాదవ్, పార్థీబన్, ఎండీ కుమార్, గుర్రపు శెట్టి, పరుశురాం శిల్పి, జాన్సన్, రవి శెట్టి, సురేష్ రాజు, మాతయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఓజిలి:** ఓజిలి ప్రధాని కూడలి వద్ద టీడీపీ నాయకులు విజయ్‌కుమార్ నాయుడు, శ్రీనివాసులురెడ్డి, షేక్ ఖలీల్, అల్లాబక్షు, శ్రీనివాసులు, వరప్రసాద్ నాయుడు, ప్రకాష్ నాయుడు, వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, సుధాకర్ రెడ్డి, ఓజిలి వెంకటయ్య, పేరం శెట్టి నాగయ్య, మోహన్ రాజు, పేరం శెట్టి ధనుంజయ్య, కె.నారాయణ, పురుషోత్తం రాజు, కోటి, సుబ్రహ్మణ్యం రాజు, శ్రావణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

**వరదయ్యపాలెం:** మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలను మండల అధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. శివయ్య, నిర్మల్, నవాబ్, మల్లీ, సురేష్‌రెడ్డి, హరి చౌదరి, పథ్వి, కుమార్ నాయుడు, వెంకీ, మునిభూషణమ్మ, శివకుమార్ పాల్గొన్నారు.

**నాయుడుపేట:** చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను టీడీపీ నాయకులు గురువారం నాయుడుపేటలోని గాంధీ మందిరం, గడియారం సెంటర్లలో ఘనంగా నిర్వహించారు. సూళ్లూరుపేట నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి నెలవల సుబ్రహ్మణ్యం కేక్ కోసి పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కోట:** కోట పట్టణంలో గురువారం చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. తెలుగుదేశం మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్‌జలీల్ అహ్మద్, నాయకులు షేక్ షంషుద్దీన్, దారా సురేష్, నాయబ్ రసూల్, నౌషాద్, కోకొర్ల మధు యాదవ్, న్యాయవాది బాబురెడ్డి, మస్తాన్ బాష, తల్లం శ్రీనివాసులు, నందం మోహన్ పాల్గొన్నారు.

**క్యాంపస్:** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని గోల్డెన్ జూబ్లీ ప్రధాన ద్వారం ఎదుట తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనంద్ గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్ శేషాద్రి నాయుడు, కే రామ్మోహన్ల ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను నిర్వహించారు.

**కేవీబీపురం:** కేవీబీపురంలో చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను మండల అధ్యక్షుడు రామాంజులనాయుడు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గోపినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

**బుచ్చినాయుడు కండ్రిగ:** బుచ్చినాయుడు కండ్రిగలో టీడీపీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను టీడీపీ మండల అధ్యక్షులు సుధాకర్ నాయుడు, నెలవాయి ఎంపీటీసీ మనోహర్ నాయుడు ఆధ్వర్యంలో చేపట్టారు.

**వాకాడు:** చిట్టమూరు టీడీపీ కార్యాలయంలో గురువారం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను కన్వీనర్ కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నెల్లూరు రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు జనార్దన్‌రెడ్డి, కస్తూరయ్య, సునీల్ రెడ్డి, ఈశ్వరయ్య, చిన్నారావు, చెంచురామయ్య తదితరులు పాల్గొన్నారు.

### నేరాలు - ఘోరాలు

## ఇంటిపట్టా రద్దు చేశారని ఆత్మహత్యాయత్నం

**ప్రజాశక్తి - నాగలాపురం:** మండల రెవెన్యూ కార్యాలయంలో అధికారుల తీరుపై మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. సురుటుపల్లి జగనన్న కాలనీలో తనకు ప్రభుత్వం ఇచ్చిన ఇంటి పట్టాను వీఆర్ఓ చంద్రశేఖర్ రద్దు చేశారంటూ మనస్తాపం చెందిన రేణుబాబు తాసిల్దార్ ప్రసన్న కుమార్ ముందే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గ్రామస్తుల సమాచారం మేరకు సురుటుపల్లి పంచాయితీ కస్తూరి నాయుడు కండ్రిగ గ్రామానికి చెందిన రేణు బాబు భార్య దీప పేరుతో ఆరు నెలల క్రితం జగనన్న కాలనీ ద్వారా భూమి పట్టా ఇచ్చారు. అయితే మూడు రోజుల ముందు గ్రామసభ నిర్వహించి విఆర్ఒ చంద్రశేఖర్ తమ ఇంటిపట్టా రద్దు చేసినట్లుగా నోటీసు ఇచ్చారని వాపోయాడు. దీంతో మనస్తాపం చెందిన రేణుబాబు తహశీల్దార్ ఎదుటే ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసి రేణుబాబును ఆస్పత్రికి తరలించారు.

## బీఆర్ఎస్ పార్టీలోకి రజనీకాంత్

**ప్రజాశక్తి-నాయుడుపేట:** సూళ్లూరుపేట నియోజకవర్గం యువనాయకులు కందాటి రజనీకాంత్‌ను హైదారాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో గులాబీ కండువా కప్పి భారతీయ రాష్ట్ర సమితిలోకి ఏపీ రాష్ట్ర అధ్యక్షులు తోట చంద్ర శేఖర్ స్వాగతించారు. నాయుడుపేట మండలం మేనకూరు గ్రామానికి చెందిన రజినీకాంత్ గతంలో కాంగ్రెస్, వైసీపీ యూత్ అధ్యక్షుడిగా కీలక పాత్ర పోషించారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో అధిక సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరడానికి సిద్ధంగా ఉన్నారని కందాటి రజనీకాంత్ ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షులుకు వివరించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ ప్రతి నియోజకవర్గం నుండి పోటీ చేస్తుందని తెలిపారు.

## యాజమాన్య నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**ప్రజాశక్తి-క్యాంపస్:** ఆధునిక ప్రపంచంలో పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థినులు యాజమాన్య నైపుణ్యాలను విస్తత స్థాయిలో పెంపొందించుకోవాలని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం కులసజీవులు ఆచార్య ఎన్. రజినీ అన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో 20 రోజులపాటు వ్యాపార యాజమాన్య విద్యార్థులకు కెనడా నుంచి వచ్చిన ఇద్దరు ఆచార్యులచే నిర్వహించిన శిక్షణ కార్యక్రమ ముగింపు వర్సిటీ సావేరి అతిథి గహంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కెనడా ఆచార్యులు బ్రెయిన్డా స్టోక్స్, సబ్రినా రాయ్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ స్కిల్స్, వివిధ రకాల యాజమాన్య పద్ధతులు నైపుణ్యాలు, వివిధ రంగాలలోని పరిస్థితులను అవగాహన చేసుకోవడంపై తెలిపారు. కార్యక్రమంలో మేనేజ్మెంట్ కళాశాల డీన్ ఆచార్య కే. అనురాధ, ఇంటర్నేషనల్ డీన్ ఆచార్య విజయలక్ష్మి, మేనేజ్మెంట్ విభాగాధిపతి ఆచార్య బి.విజయలక్ష్మి, డాక్టర్ పి.రూప, డాక్టర్ యువశ్రీ , వ్యాపార యాజమాన్య విద్యార్థినులు, పరిశోధకులు పాల్గొన్నారు.

## వేడాంలో పంటల పరిశీలన

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్:** వేడాం పంచాయతీలో సాగుచేస్తున్న వేరుశనగ, చిక్కుడు పంటలను గురువారం జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు మణి పరిశీలించారు. వేరుశనగ పంటలో ఆకుముడత నివారణ కోసం రైతులు వేప నూనెను పిచికారీ చేయాలని సూచించారు. మట్టి పరీక్షలు నిర్వహించి తగిన ఎరువులను వాడుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏవో సుధాకర్ రెడ్డి, బాలు నాయక్, పాల్గొన్నారు.

## ఇంటింటికీ రంజాన్ తోఫా

**ప్రజాశక్తి-పుత్తూరు టౌన్:** రంజాన్ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా అందించిన రంజాన్ తోఫాను పుత్తూరులోని గేట్‌పుత్తూరు ప్రాంతంలో ముస్లిం సోదరుల ఇంటింటికీ గురువారం మున్సిపల్ వైస్ ఛైర్మన్ శంకర్, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వి.ఎం మాహీన్ పంపిణీ చేశారు. మంత్రి ఆర్కే రోజాకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ షకీలా, మసీదు పెద్దలు ఖలీల్ సాహెబ్, ఇలియాస్, మస్తాన్, యూత్ నాయకులు అమీన్, మాబు, అల్తాఫ్, షబ్బీర్, అయాజ్, గేటు పుత్తూరు వైసీపీ నాయకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

**తిరుచానూరు:** ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే చెవిరెడ్డి అందించిన రంజాన్ కానుకను తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి గురువారం అందించారు. సేవా కార్యక్రమాలు చేసి రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచే ఏకైక వ్యక్తి చెవిరెడ్డి అని కొనియాడారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతర కృషి

**ప్రజాశక్తి-పుత్తూరు టౌన్:** పుత్తూరులోని 14వ వార్డులో సమస్యలు పరిష్కరించి అభివృద్ధికి కృషి చేస్తామని పుత్తూరు మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎం రెడ్డి, మంత్రి ఆర్కే రోజా సోదరులు కుమారస్వామిరెడ్డి అన్నారు. గురువారం వార్డులో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కౌన్సిలర్, వైస్ ఛైర్మన్ జయప్రకాష్, మున్సిపల్ ఛైర్మన్ హరి, మున్సిపల్ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టుదలతోనే ఉత్తమ ఫలితాలు

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:** పట్టుదలతో ఉత్తమ ఫలితాలు సాధించగలమని శ్రీ చెతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు నిరూపించారని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె పవిత్రారెడ్డి అన్నారు. స్థానిక శ్రీచైతన్య (1, 2 బ్రాంచ్‌లు) ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఐఎస్టీఎస్వోలో ప్రతిభ చూపి బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను బుధవారం అభినందించి ఘనంగా సత్కరించారు. విద్యార్థులు మరింత పట్టుదలతో చదివి ఇంకెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పవిత్ర రెడ్డి ఆకాంక్షించారు. పానగల్, జయరామరావు వీధిలోని శ్రీ చైతన్య స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. డీఎస్పీ విశ్వనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏజీఎం శ్రీనివాసులు, ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యువకవి అంజనాద్రికి సన్మానం



**ప్రజాశక్తి-తిరుచానూరు:** తిరుచానూరుకు చెందిన ప్రముఖ రచయిత, కవి అంజనాద్రికి ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలలో పాల్గొని 'వరల్డ్ రికార్డు ప్రశంసా పత్రం' అందుకున్న సందర్భంగా తిరుచానూరు పంచాయతీ సర్పంచ్ కీరకట్టు రామచంద్రారెడ్డి ఆయన్ను గురువారం ఘనంగా సన్మానించారు. పార్టీ నాయకులు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీధర్‌రెడ్డి, వార్డు మెంబర్ మునీంద్ర, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# శెట్టిపల్లికి దాహమేస్తోంది..!

- తిరుపతిలో విలీనం సరే పర్యవేక్షణ కరువు
- 60 రోజులుగా అందని తాగునీరు
- పట్టించుకోని అధికారులు

**ప్రజాశక్తి - తిరుపతి సిటి**

**నాడు పంచాయతీ... నేడు కార్పొరేషన్‌లో భాగం.. ఒకప్పుడు అటు వ్యవసాయానికి, ఇటు తాగునీటికి అక్కడ కొదవలేదు. ఇప్పుడు వ్యవసాయం పోయింది. నీటి సౌకర్యం లేదు. చివరికి తాగేందుకూ కటకటలాడిల్సిన దుస్థితి. ఇది ఏ మారుమూల గ్రామమో కాదు. స్మార్ట్‌సిటీగా ఎదుగుతున్న తిరుపతి కార్పొరేషన్‌లో ఇటీవల విలీనమైన శెట్టిపల్లి పంచాయతీ పరిస్థితి. పక్కనే తిరుపతి నగరానికి సరఫరా అయ్యే తెలుగుగంగ పైప్‌లైన్ పోతున్నా, ఇక్కడి ప్రజానీకానికి చుక్కనీరు కరువన్నది వాస్తవం.**

శెట్టిపల్లి తిరుపతి రూరల్‌లో మేజర్ పంచాయతీలో ఒకటి. ఇందులోని గ్రామాలను విభజించి ప్రత్యేకంగా గత పంచాయతీ ఎన్నికల్లో నాలుగు పంచాయతీలను ఏర్పాటు చేశారు. శెట్టిపల్లి పంచాయతీలో ఉప్పరపాళెం, వినాయకనగర్, సిఆర్ఎస్ క్వార్టర్స్, చెన్నయ్‌గుంట, మంగళం, మిట్టగాందీపురం, శెట్టిపల్లి హరిజనవాడ, శెట్టిపల్లిని ఉంచారు. ఇటీవల శెట్టిపల్లి పంచాయతీని కార్పొరేషన్‌లో విలీనం చేయాలని గత కొన్ని సంవత్సరాలగా ప్రతిపాదనలు జరిగాయి. ఎట్టకేలకు ఈ ఏడాది ఫిబ్రవరిలో తిరుపతి కార్పొరేషన్‌లో శెట్టిపల్లి పంచాయతీని విలీనం చేశారు. అందులో చెన్నయ్‌గుంట, మంగళం, మిట్టగాంధీపురం గ్రామాలను రూరల్ పంచాయతీలో కలిపి, మిగిలిన శెట్టిపల్లి, శెట్టిపల్లి హరినజవాడ, సిఆర్ఎస్ క్వార్టర్స్, ఉప్పరపాళెం, వినాయనగర్‌లను కార్పొరేషన్‌లో కలిపారు. అంతాబాగానే ఉంది. కానీ శెట్టిపల్లి దాహార్తిని తీర్చేది ఓవర్‌హెడ్ ట్యాంకు. అది గత రెండు నెలలుగా మరమ్మత్తుకు గురయ్యింది. అప్పుడు పంచాయతీ పరిధిలో గ్రామం ఉండడంతో దాన్ని రిపేర్ చేసేందుకు ట్యాంక్‌కు నీటిసరఫరాను నిలిపివేశారు. మోటార్ల ద్వారా తాత్కాలికంగా నేరుగా నీటిసరఫరాను ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నారు. విద్యుత్ సరఫరా ఆటంకం, తదితర కారణాలతో నీటిసరఫరా సక్రమంగా లేదు. ఈ దశలో కార్పొరేషన్‌లో విలీనం కావడంతో ట్యాంకు మరమత్తులు చేసేందుకు పంచాయతీ, కార్పొరేషన్ అధికారులు ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ చేతులు దులుపుకుంటున్నారు. దీంతో మరమత్తులకు నోచుకోలేదు. 60 రోజులపైగా శెట్లిపల్లిలో నివశించే సుమారు 1000 కుటుంబాలు తాగునీటికి కటకటలాడుతున్నాయి. తెలుగుగంగ నీళ్లు ఇస్తామని విలీనం సమయంలో హామీ ఇచ్చారు. అందుకు రెండు కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. కానీ ఇప్పటి వరకు అతీగతీ లేదు. విధిలేని పరిస్థితుల్లో ప్రజలు అద్దె ట్యాంకర్ల ద్వారా నీటిని తోలుకుంటున్నారు. నిరుపేదలు అది కూడా లేక ఇబ్బంది పడుతున్నారు. రెండునెలలైనా కనీసం నీళ్లు ఇవ్వలేని కార్పొరేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు శెట్టిపల్లి భూముల సమస్యను ఏ మాత్రం పరిష్కరిస్తారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తుండడం గమనార్హం. ఇకనైనా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### భూముల కథ దేవుడికెరుక నీళ్లివ్వండి

భూముల సమస్య దేవుడికి ఎరుక కనీసం ప్రాణాలతో ఉండేందుకు గుక్కెడు మంచీనీళ్లు ఇవ్వండి. వారం రోజులుగా నీళ్లు లేకుండా ఇబ్బంది పడుతున్నాము. పంచాయతీ కార్యదర్శిని అడిగితే గ్రామం కార్పొరేషన్‌లో విలీనం అయింది, వాళ్లు పరిష్కరిస్తారు అంటున్నారు. కార్పొరేషన్ వాళ్లు ఇప్పటి వరకు ఈ గ్రామానికి వచ్చిన దాఖలాలు లేవు. మా సమస్యను ఎవ్వరు పరిష్కరిస్తారు.

**- లక్ష్మయ్య, శెట్టిపల్లి**

### పంచాయతీలో తిరగలేకపోతున్నాం

పంచాయతీ ఎన్నికల్లో శెట్టిపల్లి వార్డు మెంబరుగా ఎన్నికయ్యాను. సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చాం. భూ సమస్యలు పరిష్కారం కాలేదు. రోడ్లు, కాల్వల పనులు చేయలేదు. ఆఖరికి మంచినీటిని ఇవ్వలేకపోతున్నాం. ట్యాంకు రిపేరు చేయాలని కొంత డబ్బును కేటాయించి పనులు ప్రారంభించాం. ఇంతలో కార్పొరేషన్‌లో విలీనం కావడంతో ఆగిపోయాయి. నీళ్లు ఇవ్వలేరని పంచాయతీ ప్రజలు మమ్మల్ని దుమ్మెత్తిపోస్తున్నారు. కార్పొరేషన్ వారైన మంచినీటి సరఫరాను అందించాలి.

**- వాసు, వార్డుమెంబర్**

## టీడీపీ పట్టణ అధికార ప్రతినిధిగా బాబు

**ప్రజాశక్తి-పుత్తూరు టౌన్:** పుత్తూరు పట్టణ టిడిపి అధికార ప్రతినిధిగా బాబును నియమించినట్లు నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గాలి భాను ప్రకాష్ గురువారం ప్రకటించారు. పట్టణంలో పార్టీ అభివృద్ధికి కష్టపడి పని చేయాలని సూచించారు. తనకు పదవిని కేటాయించిన భానుప్రకాష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు ఎన్నికల్లో తన వంతు కష్టపడి పనిచేస్తానని తెలిపారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన అవసరం



**ప్రజాశక్తి-పుత్తూరు టౌన్:** అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని.. అగ్నిమాపక అధికారి నేతాజీ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా గురువారం పుత్తూరు అగ్నిమాపక కార్యాలయ ఆవరణలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది రామస్వామి, మనోజయ్య, శరత్, దానంజయ్, శ్రీధర్ పాల్గొన్నారు.

**In The Court of the Hon'ble V Addl. District Judge, Tirupati**
**I.A.No. 241 / 2019, O.S.No.95/2017**
Between:
T. Sankar (Died)
T. GiriPrasad and others...Petitioners/Plaintiffs
AND:
M.Krishnaiah (Died)
M.Venkata Ramaiah and others
.....Respondents/Defendants
**Notice to Respondent No 3 to 5**
To
R3: M. వెంకటరామయ్య S/o Late. M. క్రిష్ణయ్య
R4: M. ఈశ్వరయ్య S/o Late. M. క్రిష్ణయ్య
R5: M. మురళి S/o Late. M. ఈశ్వరయ్య
అందరి నివాసము Door No.1-130, పైడిపల్లి గ్రామం, శానంబట్ల పోస్టు, తిరుపతి రూరల్ (మం), చిత్తూరు జిల్లా.
పై దావా వాది ప్రతివాదిపై దాఖలు పరచి, దావాసొత్తును అగ్రిమెంటు తేది. 29-05-2015 ప్రకారము, రిజిష్టర్ చేయమని వేసుకున్న పైదావా విచారణలో ఉండగా ప్రతివాది గతించినందున, సదరు ప్రతివాదికి మీరు వారసులు అయినందున మిమ్ములను ప్రతివాదులుగా చేర్చమని వేసుకున్న పై మనువులో మీకు ఏలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల తేది. 03-05-2023 సం॥న పగలు 10.30గం॥లకు పై కోర్టులో హాజరై మీయొక్క ఆక్షపణలు తెలుపుకోవలసినది. లేనంతట పై మనువు మీపరోక్షమున తీర్మానించబడునని తెలుపడమైనది.
వాయిదా : 03-05-2023
Sd/
**N. RAVI KUMAR, B.A., B.L.,**
**B. SREERAMULU, B.A., LL.B.,**
**ADVOCATES, TIRUPATI,**
**CELL : 9959762439**

**IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, GUDUR**
**S.O.P. NO. 14 / 2023**
1. Mohammed Syed Faozal M, S/o. Late A. Masthan (Father), S/o. Late Saliya Bee (Mother), G/o. Venkat Hussian, G/o. Vennati Rahamad Bee, Muslim aged about 10yr 10 month 02 days, (Being minor rep. by his grand father, next friend and matural guardian, Venkat Hussian, S/o. Late Meerasaheb, F/o. Late A.Masthan, Muslim, aged about 64 yeras, Bheemulavaripalem Village, Karuru Post, Tada Mandal, Tirupathi District.
......Petitioner
Vs
Nill .....Respondent
**నోటీసు**
ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా పై తెలిపిన పిటిషనర్ తన మనవడు అయిన మహమద్ సయీద్ ఫాసిల్ యం కు సంబంధించి తన తండ్రికి రావలసిన death benefits, distribution of penson benefits provide by the respective offices are 1) Sri Durgadevi Polytechnic College, Kavaraipettai, Chennai and 2) The Regional Commissioner of Employee Provident Fund Office, Ambattur, etc., లను తీసుకొనుటకు తనను గార్డియన్ గా నియమించమని పై పిటిషన్ వేసియున్నారు. పై పిటిషన్ ఆర్డర్స్కు గాను తే.03-05-2023 దిన వాయిదా వేసియున్నారు. కావున ఈ విషయమై ఎవరికైనా ఆక్షేపణలు ఉన్న యెడల తే.03-05-2023 దిన ఉ.10.30ని. పై కోర్టులో హాజరు అయ్యి మీ అక్షేపణలు తెలుపుకోవలసిందని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.
ఇట్లు
**A. Kiran Kumar, M.C.A., LL.B.,**
**Advocate, Naidupet.**

**In The Court of the Hon'ble V Addl. District Judge, Tirupati**
**I.A.No. 239 / 2019, O.S.No.95/2017**
Between:
T. Sankar (Died)
T. GiriPrasad and others...Petitioners/Plaintiffs
AND:
M.Krishnaiah (Died)
M.Venkata Ramaiah and others
.....Respondents/Defendants
**Notice to Respondent No 3 to 5**
To
R3: M. వెంకటరామయ్య S/o Late. M. క్రిష్ణయ్య
R4: M. ఈశ్వరయ్య S/o Late. M. క్రిష్ణయ్య
R5: M. మురళి S/o Late. M. క్రిష్ణయ్య
అందరి నివాసము Door No.1-130, పైడిపల్లి గ్రామము, శానంబట్ల పోస్టు, తిరుపతి రూరల్ (మం), చిత్తూరు జిల్లా.
పై దావా వాది ప్రతివాదిపై దాఖలు పరచి, దావాసొత్తును అగ్రిమెంటు తేది. 29-05-2015 ప్రకారము, రిజిష్టర్ చేయమని వేసుకున్న పైదావా విచారణలో ఉండగా ప్రతివాది గతించినందున, సదరు ప్రతివాదికి వారసులు అయిన మిమ్ములను ప్రతివాదులుగా చేర్చుటకు అయిన ఆలస్యమును మన్నించమని వేసుకున్న పై మనువులో మీకు ఏలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల తేది. 03-05-2023 సం॥న పగలు 10.30గం॥లకు పై కోర్టులో హాజరై మీయొక్క ఆక్షపణలు తెలుపుకోవలసినది. లేనంతట పై మనువు మీపరోక్షమున తీర్మానించబడునని తెలుపడమైనది.
వాయిదా : 03-05-2023
**N. RAVI KUMAR, B.A., B.L.,**
**B. SREERAMULU, B.A., LL.B.,**
**ADVOCATES, TIRUPATI,**
**CELL : 9959762439**

**In The Court of the Hon'ble V Addl. District Judge, Tirupati**
**I.A.No. 240 / 2019, O.S.No.95/2017**
Between:
T. Sankar (Died)
T.GiriPrasad and others ...Petitioners/Plaintiffs
AND:
M.Krishnaiah (Died)
M.Venkata Ramaiah and others
.....Respondents/Defendants
**Notice to Respondent No 3 to 5**
To
R3: M. వెంకటరామయ్య S/o Late. M. క్రిష్ణయ్య
R4: M. ఈశ్వరయ్య S/o Late. M. క్రిష్ణయ్య
R5: M. మురళి S/o Late. M. క్రిష్ణయ్య
అందరి నివాసము Door No.1-130, పైడిపల్లి గ్రామం, శానంబట్ల పోస్టు, తిరుపతి రూరల్ (మం), చిత్తూరు జిల్లా.
పై దావా వాది ప్రతివాదిపై దాఖలు పరచి, దావాసొత్తును అగ్రిమెంటు తేది. 29-05-2015 ప్రకారము, రిజిష్టర్ చేయమని వేసుకున్న పైదావా విచారణలో ఉండగా ప్రతివాది గతించినందున, సదరు ప్రతివాదికి వారసులు అయిన మిమ్ములను ప్రతివాదులుగా చేర్చుటకు సకాలంలో మనువు దాఖలు పరచనందున, సదరు దావా అబేట్‌మెంట్ ఉత్తర్వులను తిరిగి పరిశీలించమని వేసుకున్న పై మనువులో ప్రతివాదులు అయిన మీకు ఏలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల తేది. 03-05-2023 సం॥న పగలు 10.30గం॥లకు పై కోర్టులో హాజరై మీయొక్క ఆక్షపణలు తెలుపుకోవలసినది. లేనంతట పై మనువు మీపరోక్షమున తీర్మానించబడునని తెలుపడమైనది.
వాయిదా : 03-05-2023
Sd/
**N. RAVI KUMAR, B.A., B.L.,**
**B. SREERAMULU, B.A., LL.B.,**
**ADVOCATES, TIRUPATI,**
**CELL : 9959762439**